SANTOOR WOMEN'S Scholarship
BRIGHTENING WOMEN'S FUTURE

WIPRO Applying Thought
Wipro Cares

# తరచుగా అడిగే ప్రశ్నలు

**1. స్కాలర్‌షిప్ కోసం ఎవరు దరఖాస్తు చేయవచ్చు?**

జ: తగిన సౌకర్యాలు లేని మరియు ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్న కుటుంబాలకు చెందిన అమ్మాయిలకు తమ డిగ్రీ లేదా డిప్లొమా చదువు కొనసాగించుటకు సంతూర్ స్కాలర్‌షిప్పులు అందించబడుతున్నవి. ఈ స్కాలర్ షిప్పులు కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు వర్తిస్తాయి.

**2. ఈ స్కాలర్‌షిప్‌ను పొందుటకు అర్హతలు ఏమిటి?**

జ: దరఖాస్తుదారులు స్కాలర్‌షిప్పు కొరకు పరిశీలించబడుటకు క్రింది అర్హతలు కలిగి ఉండవలెను:

- ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసి ఉండాలి.
- 2015–16 విద్యా సంవత్సరంలో గవర్నమెంట్ స్కూల్/జూనియర్ కాలేజ్‌లో తమ ఇంటర్ పూర్తి చేసి ఉండవలెను.
- ఏదైనా గుర్తింపు పొందిన ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్‌లో 2016–17లో ప్రారంభం అయ్యే ఫుల్ టైమ్ డిప్లొమా/గ్రాడ్యుయేట్ ప్రోగ్రాంలో ప్రవేశం పొంది ఉండవలెను.
- కనీసం రెండు సంవత్సరాల కాలవ్యవధి కలిగిన గుర్తింపు పొందిన కోర్సులో ప్రవేశం పొంది ఉండవలెను.

**3. నేను ఒక సంవత్సరం డిప్లొమా తీసుకోవాలనుకుంటున్నాను, ఈ సహాయానికి నాకు యోగ్యత ఉంటుందా?**

జ: ఉండదు, ఈ స్కాలర్‌షిప్పుకి యోగ్యత పొందుటకు మీరు కనీసం రెండు సంవత్సరాల డిప్లొమా లేదా డిగ్రీ కోర్సులో ప్రవేశం పొంది ఉండాలి.

**4. ఈ స్కాలర్‌షిప్పు ట్యూషన్ ఫీజు కొరకు ఉద్దేశించ బడినదా?**

జ: విద్యార్థినులు ఈ స్కాలర్‌షిప్పు మొత్తాన్ని ట్యూషన్ ఫీజు కొరకు గాని లేదా చదువుకి సంబంధించిన మరే ఇతర ఖర్చులకు అయినా ఉపయోగించుకోవచ్చు.

**5. నేను ఎలా దరఖాస్తు చేయాలి?**

జ: సంబంధిత స్కూలు/జూనియర్ కాలేజి యొక్క హెడ్ టీచర్/ప్రిన్సిపాల్ వద్ద లభించే అప్లికేషన్ ఫారమ్‌లలో యోగ్యత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేయవచ్చును. ఇంకా దరఖాస్తు ఫారములు www.santoorscholarships.com నుండి డౌన్‌లోడ్ కూడా చేసుకోవచ్చు.

**6. నేను దరఖాస్తు ఫారంని ఎలా అందజేయ వలసి ఉంటుంది?**

జ: సక్రమంగా నింపి పూర్తి చేసిన దరఖాస్తు ఫారంని క్రింది చిరునామాకు విశ్వసనీయమైన కొరియర్ లేదా పోస్టు ద్వారా పంపించవలెను: Wipro Cares - Santoor Scholarship, Doddakannelli, Sarjapur Road, Bangalore – 560035

**7. దరఖాస్తు ఫారముతో నేను అందజేయవలసినవి ఏమిటి?**

జ: దరఖాస్తు ఫారముతో క్రింద తెలియజేసినవి జతచేసి అందజేయవలెను:

- ఇటీవల తీయబడిన రెండు పాస్‌పోర్ట్ సైజు కలర్ ఫొటోగ్రాఫ్‌లు
- అభ్యర్థిని యొక్క బ్యాంక్ పాస్‌బుక్‌లోని మొదటి రెండు పేజీలు
- పేరెంట్ / గార్డియన్ యొక్క ఆధార్ కార్డ్ / రేషన్ కార్డ్ యొక్క ఫొటోకాపీ
- గ్రేడ్ 10 సర్టిఫికేట్
- గ్రేడ్ 12/ఇంటర్/ పియుసి సర్టిఫికేట్ లేదా ప్రొవిజనల్ గ్రేడ్ 12/ఇంటర్/ పియుసి సర్టిఫికేట్/ ఎగ్జామినేషన్ హాల్ టికెట్

**8. నేను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయవచ్చా?**

జ: వీలు లేదు, అయితే దరఖాస్తు ఫారములను www.santoorscholarships.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు మరియు సక్రమంగా నింపి పూర్తిచేసిన దరఖాస్తు ఫారముని పైన తెలియచేసిన విధముగా అందజేయవలసి ఉంటుంది.

**9. దరఖాస్తు చేయుటకు చివరి తేదీ ఏమిటి?**

జ: ఏప్రిల్ 1, 2016 నుండి దరఖాస్తు ఫారములు లభించును మరియు పూర్తి చేయబడిన ఈ దరఖాస్తులు అందజేయుటకు చివరి తేది జూలై 31, 2016.

**10. ఈ స్కాలర్‌షిప్పు పొందుటకు నేను ఏదైనా పరీక్ష రాయవలసి ఉంటుందా?**

జ: లేదు, ఎటువంటి పరీక్ష ఉండదు, కాని ఈ స్కాలర్‌షిప్‌కి అర్హత పొందేందుకు మీరు పైన తెలియజేసిన అర్హతలు (ప్రశ్న 2 లోనివి) కలిగి ఉండవలెను.

**11. నేను కోర్సు పూర్తి చేసే వరకు ఆర్థిక సహాయం అందజేయబడుతుందా?**

జ: అవును, ఈ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం కోర్సు కాల వ్యవధి ఉన్నంత వరకు కొనసాగుతుంది. అయితే, ఈ కోర్సు పూర్తి అయ్యేవరకు, తర్వాత సంవత్సరాలలో ఈ సహాయం అందుకొనుటకు మీరు విజయవంతమైన విద్యాసంవత్సరం రికార్డు చూపించవలసి ఉంటుంది.

**12. స్కాలర్‌షిప్ సహాయం రూపంలో ఒక్కొక్కరికి ఎంత ఆర్థిక మొత్తం అందుతుంది?**

జ: డిప్లొమా / డిగ్రీ కొరకు అభ్యర్థులు చదువుతున్న కాలేజి స్థానం పై ఆధారపడి, విద్యార్థినులకు సంవత్సరానికి 36,000 లేదా 24,000 ఆర్థిక సహాయం అందజేయబడుతుంది.

**13. చెల్లింపు ఎలా జరుగుతుంది ?**

జ: ఈ మొత్తం నేరుగా మీ బ్యాంక్ అక్కౌంట్‌లోకి జమ చేయబడుతుంది.

**14. స్కాలర్‌షిప్ ఎంపిక గురించి సమాచారం ఎప్పుడు అందజేయబడుతుంది?**

జ: ఆగస్టు మూడవ వారంలో మీకు ఈ సమాచారం తెలియజేయబడుతుంది.

**15. మిగిలిన సందేహాలకు నేను ఎవరిని సంప్రదించవలసి ఉంటుంది?**

జ: మీరు santoor.scholarship@wipro.com కి ఈ–మెయిల్ చేయవచ్చు లేదా +917337835166 కి ఫోన్ చేయవచ్చు.